Two Day Faculty Development Programme on

# "TEACHING METHODS, TOOLS AND TECHNIQUES"

Organized by

## Internal Quality Assurance Cell (IQAC)

6th & 7th June, 2018

Day – I
(6th June, 2018)



Welcoming address by Dr. V. Subhashini, Co-ordinator, IQAC



Smt. JSV Krishna Kumari offering bouquet to the Resource Person Dr. O.V. Krishnaiah Chetty, Professor of Mechanical Engg (Retd.) IIT Chennai Dean (Mech. Engg.), SVCET, Chittoor



Prayer Song



Sri E. Vara Prasad, Vice – Principal, introducing
the Resource Person Dr. O.V. Krishnaiah Chetty





Faculty at the FDP

## TEHNICAL SESSION – I





Dr. O.V. Krishnaiah Chetty, Professor of Mechanical Engg (Retd.) IIT Chennai
Dean (Mech. Engg.), SVCET, Chittoor explaining his views on Research Methodology

# TEHNICAL SESSION – II



Introducing the Resource Person Dr. A. Patanjali Sastry by Sri P. L. Ramesh, Director, Academics & Planning



Dr. A. Patanjali Sastry, Head of the Dept. of Computers, PSCMR College of Engineering and Technology honoured with a bouquet





Implementation of learning strategies by Dr. A. Patanjali Sastry



Felicitation to Dr. A. Patanjali Sastry

# TEHNICAL SESSION – II




Sri B. Srikanth Reddy, Computer Science Department, PSCMR College of Engineering, Vijayawada about MOOCS




Faculty listening to the lecture



Felicitation to Sri B. Srikanth Reddy

Day – II - 7th June, 2018

## TEHNICAL SESSION – III





Dr. Achutha Jois, Chairman& Director at Atma & Acliv Group, Bengaluru, about Traditional Pedagogical Teaching tools



Felicitation to Dr. Achutha Jois

# TEHNICAL SESSION – IV



Introducing the Resource Person Dr. G.N. Satish by
Sri. T. David Johnson, Head, Dept. of Computer Science




Talk on Online Courses by Dr. G.N. Satish, Head of M.B.A Dept. Aurora's Post Graduation College (M.B.A), Hyderabad




Felicitation to Dr. G.N. Satish

Two Day Faculty Development Programme on

# "TEACHING METHODS, TOOLS AND TECHNIQUES"

Organized by

## Internal Quality Assurance Cell (IQAC)

6th & 7th June, 2018

## Report

The Internal Quality Assurance Cell (IQAC) conducted an FDP program on Teaching Methods, Tools and Techniques on 06.06.2018 & 07.06.2018. The program was inaugurated by Vice-Principal Sri. E. VaraPrasad at 10.00AM in Vivekananda Seminar Hall. Dr. V. Subhashini, IQAC Co-ordinator has given the Welcome address and invited the Resource Person of First session Dr. O. V. Krishnaiah Chetty, Professor of Mech. Engineering (Retd), IIT Chennai on to the dais. The Introduction of the Resource person was given by Sri. E. Vara Prasad.

The first session started at10.15 AM and ended at 1.00 Pm. Dr. O. V. Krishnaiah Chetty gave an elaborative lecture on Research Methodology. He told that Research is a systematic investigation into a chosen area to bring the unknown into focus. He advised the faculty to create an atmosphere of research around them and involve students in their work. He concluded by advising the faculty to check new frontiers of working and new methods to get finer details; Do not stop working and keep continuously updating.

The Lunch break is from 1.00Pm to 2.00 Pm.

Technical session II started at 2.00Pm. The resource person for this session was Dr. A. Patanjali Sastry, Department of Computer Science, PSCMR College of Engineering, Vijayawada. The Introduction of the Resource person was given by Sri. P. L. Ramesh, Director, Academics and Planning. His Lecture was on Implementation of strategies to help improve student learning and Professional Development of Faculty. The faculty was impressed by his lecture. After a tea break for 15 minutes the second lecture started at 3.30PM. The resource person was B. Sri Kanth Reddy of Computer Science Department, PSCMR College of Engineering, Vijayawada. He gave information about MOOCS, and how they can be initiated in Degree Colleges.

The FDP Program on Second Day started at10.00AM. The Resource person for third session was Prof. Achutha Jois, Chairman & Managing Director, Acliv Group & Acliv Technologies Pvt. Ltd. Bangalore.

He was introduced by Dr. K. Naveen Kumar, Lecturer in Mathematics. He explained about Traditional Pedagogical Trends and Global Teaching trends. The fourth technical session started at 2.00PM. The resource person was Dr. G. N. Satish, working as Head of M.B.A Department at Aurora's Post Graduation College (M.B.A), Hyderabad. He was introduced by Sri. David Johnson HoD of Computer Science Department. He has given awareness on online courses in an elaborate manner. The FDP Program ended by receiving feedbacks from the Participants.

## PAPER CLIPPINGS



### బోధనా పద్ధతులకు సాంకేతికతను జోడిస్తే మేలు

★ చెన్నై ఐఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఓలేటి

పాతబస్తీ, జూన్ 6: బోధనా పద్ధతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించటం ద్వారా విద్యార్థులను మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని ఐఐటీ చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకటకృష్ణయ్య చెట్టియార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు చేపట్టిన అధ్యాపకుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయన ముఖ్యవక్తగా మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధనా పద్ధతులను మెరుగుపరచుకోవటం ద్వారా విద్యార్థులకు మరింత చక్కని బోధన చేయవచ్చని చెప్పారు. అంతేకాకుండా తమలోని నైపుణ్యాలకూ పదునుపెట్టిన వారవుతారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులనే కాకుండా అధ్యాపకులను కూడా ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఏటా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులను ఆకట్టుకోవటమే కాకుండా వారిని ఉత్తమంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలన్నారు. మధ్యాహ్నం జరిగిన సదస్సులో వివిధ ప్రాంతాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి, బీ శ్రీకాంత్ రెడ్డి అధ్యాపకులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఐక్యూఏసీ విభాగం కన్వీనర్ డాక్టర్ వీ సుభాషిణి స్వాగతం పలికారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ పర్యవేక్షించగా మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే నవీన్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు పీఎల్ రమేష్, జాన్సన్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వెంకట కృష్ణయ్య చెట్టియార్



హాజరైన అధ్యాపకులనుద్దేశించి మాట్లాడుతున్న ఐఐటీ చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య

### బోధనా పద్ధతులకు సాంకేతికత జోడించాలి

▸▸ ఐఐటీ చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య

**వన్‌టౌన్, జూన్ 6 :** బోధనా పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం ద్వారా విద్యార్థులు మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు అవకాశముంటుందని ఐఐటీ చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య చెట్టియర్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆద్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన అధ్యాపకుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓలేటి వెంకట కృష్ణయ్య చెట్టియర్ మాట్లాడుతూ అధ్యాపకులు బోధనా పద్ధతులను మెరుగు పరచుకోవడం ద్వారా విద్యార్థులకు మరింత చక్కని బోధనను కొనసాగించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మట్లాడుతూ ప్రతి ఏటా ఈ విధమైన శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం జరిగిన సెషన్స్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఏ. పతంజలిశాస్త్రి, బి. శ్రీకాంతి రెడ్డి, అధ్యాపకులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ విభాగ కన్వీనర్ డాక్టర్ వి. సుభాషిణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, నవీన్ కుమార్, సీనియర్ అధ్యాపకులు పి.ఎల్. రమేష్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 07 June 2018
epaper.andhrajyothy.com/c/29317602



### బోధనా పద్ధతులకు సాంకేతికతను జోడించాలి

**వన్‌టౌన్, జూన్ 6 (ప్రభన్యూస్):** బోధనా పద్ధతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించటం ద్వారా విద్యార్థులకు మరింత విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దవచ్చని ఐఐటి చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య చెటి అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన అధ్యాపకుల శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ఓలేటి చెట్టియర్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవాలని దీని ద్వారా విద్యార్థులకు మరింతగా చక్కని బోధన చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా అధ్యాపకులు తమలోని నైపుణ్యాలకు కూడా పదును పెట్టినవారవుతారని అన్నారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా, వారిలో అధ్యయన శీలతను ప్రోత్సహించే విధంగా అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలన్నారు. ముఖ్యంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవకాశమున్నంత మేర సద్వినియోగం చుసుకోవటం వలన విస్తృతమైన విజ్ఞానాన్ని అందించేందుకు అవకాశముంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, వివిధ ప్రాంతాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి, బి. శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులకు పలు అంశాలపై సూచనలు చేసారు.

ఓలేటి వెంకట కృష్ణయ్యను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

ఈ సభకు ఐక్యూఏసీ విభాగం కన్వీనర్ డాక్టర్ వి. సుభాషిణీ స్వాగతం పలికారు.
కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ పర్యవేక్షించ గా మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. నవీన్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు పీఎల్. రమేష్, జాన్సన్ పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 07 June 2018
epaper.prabhanews.com/c/29317758

# బోధనా పద్ధతులకు సాంకేతికత జోడిస్తే మేలు



మాట్లాడుతున్న వెంకటకృష్ణయ్య

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అధ్యాపకులు తమ బోధనా పద్ధతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం వల్ల విద్యార్థులను మరింత సులభంగా బోధించవచ్చని ఐఐటీ చెన్నై విశ్రాంత ఆచార్యుడు ఓలేటి వెంకటకృష్ణయ్య అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న అధ్యాపకుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధనా పద్ధతులను మెరుగుపరచుకోవడం, నైపుణ్యతను పెంపొందించుకోవడం వల్ల విద్యార్థులకు చక్కటి బోధన చేయవచ్చని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అవకాశం ఉన్నంత వరకు సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రిన్సిపల్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో అధ్యాపకుల బోధన ఉండాలనే ఏటా శిక్షణ ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పతంజలి శాస్త్రి, శ్రీకాంత్‌రెడ్డి, సుభాషిణి, వరప్రసాద్, నవీన్‌కుమార్, పీఎల్ రమేష్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో బోధనపై మరింత పట్టు



డాక్టర్ వెంకట కృష్ణయ్య చెట్టియార్

**వన్‌టౌన్ :** సాంకేతికతను బోధనా పద్ధతులకు జత చేయటం ద్వారా విద్యార్థులకు మరింత మేలు జరుగుతుందని ఐఐటీ చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య చెట్టియార్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన అధ్యాపకుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఓలేటి కృష్ణయ్య చెట్టియార్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధనా పద్ధతులకు ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలన్నారు. తద్వారా అధ్యాపకులు తమలోని నైపుణ్యాలకు కూడా పదును పెట్టిన వారవుతారని వివరించారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారిలో అధ్యయనశీలతను ప్రోత్సాహించే విధంగా బోధనను కొనసాగించాలన్నారు. ముఖ్యంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవకాశమునంత మేర సద్వినియోగం చేసుకోవటం వలన విస్తృతమైన విజ్ఞానాన్ని అందించేందుకు అవకాశముంటుం దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులనే కాకుండా అధ్యాపకులను కూడా ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఏటా ఈ విధమైన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులను ఆకట్టుకోవటమే కాకుండా వారిని ఉత్తమంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎ.పతంజలిశాస్త్రి, బి.శ్రీకాంత్‌రెడ్డిలు అధ్యాపకులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ సభకు ఐక్యూఏసీ విభాగ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి స్వాగతం పలికారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ పర్యవేక్షించగా మరో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్‌కుమార్ సీనియర్ అధ్యాపకులు పీఎల్ రమేష్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 07 June 2018
epaper.sakshi.com/c/29316930

# బోధనా పద్ధతులకు సాంకేతికత అవసరం



వెంకట కృష్ణయ్యను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

**ప్రజాశక్తి -వన్‌టౌన్**

బోధనా పద్ధతులకు సాంకేతికతను జోడిస్తే విద్యార్థులను మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు అవకాశముంటుందని ఐఐటి చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఓలేటి వెంకట కృష్ణయ్య చెట్టియర్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఐక్యూఏసి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన అధ్యాపకుల శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఓలేటి కృష్ణయ్య చెట్టియర్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవడం ద్వారా విద్యార్థులకు మరింత చక్కని బోధన చేయడానికి అవకాశముంటుందని తెలిపారు. అధ్యాపకులు తమలోని నైపుణ్యాలకు పదును పెట్టినవారవుతారని వివరించారు. అదే విధంగా విద్యార్థుల్లో ఆసక్తిని, అధ్యయనశీలతను ప్రొత్సహించే విధంగా అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలన్నారు. అనంతరం ఆయన్ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళావాల వైస్ ప్రిన్సిపల్ ఈ.వరప్రసాద్, పర్యవేక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.నవీన్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు పిఎల్ రమేష్, జాన్సన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విజయవాడ Thu, 07 June 2018
epaper.prajasakti.com/c/29317867